
# సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 24 డిసెంబర్ 2024 | పేజీలు 8


## ఎమ్మెల్యేలతో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి భేటి



2లో..



### రెవెన్యూ సమస్యల పరిష్కారంపై

# ప్రత్యేక దృష్టి సారించండి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్.. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు263 అర్జీలు**

**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ ఉదయభాస్కర్ రావు, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా మిగతా 2లో

### పార్కు పనెలేమాయే... కేటాయించిన

# నిధులేమాయే..!



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఆరు పార్కులకు నిధులు కేటాయిస్తున్నామని, పనులు ప్రారంభిస్తామని చెప్పి చెప్పిన పాలకులు, అధికారులు ఆ పార్కుల పనిచేయక పోగా కేటాయించిన నిధులేమయ్యాయోనని పలువురు పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఆత్మకూరు-బట్టేపాడు మార్గంలో దాదాపు కోటిరూపాయలతో పార్కు ఏర్పాటు చేస్తామంటూ గతంలో అక్కడున్న స్థలానికి చుట్టూరా ప్రహరీ నిర్మించారు. అనంతరం ఏమాత్రం పనులు జరుగకపోగా నాశిరకంగా నిర్మించిన ప్రహరీగోడకూడా పడిపోసాగింది. ఆస్థలం నిరుపయోగంగా ఉంది. కాగా ఆత్మకూరు మున్సిపల్ బస్టాండు సమీపంలో 2015లో పార్కు నిర్మిస్తామంటూ అధికారులు, పాలకులు హడావిడి చేశారు. ఈనాటికీ ఆ స్థలం పార్కుకు నోచుకొనకుండా నిర్మానుష్యంగా దర్శనమిస్తుండగా జనాలు బహిర్భూమిగా వినియోగించుకుంటున్నారు. 2015లో ఆత్మకూరు పురపాలక సంఘానికి ఎస్సీ,ఎస్టీసబ్‌ప్లాన్ నిధులు 10.5కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, ఎస్సీ,ఎస్టీ నివాసప్రాంతాల్లో సిమెంటురోడ్లు నిర్మించారు. అందులోభాగంగా శ్మశాన వాటికలు, డిజిటల్‌లైబ్రరీలుకు కూడా కొంతమేరకు నిధులు కేటాయించగా కొంతమేరకు పనులు కూడా జరిగాయి. బస్టాండు సమీపంలోని 12,13వార్డులకు సంబంధించి అక్కడ ఒక ఎకరా స్థలం పార్కుకు ఉద్దేశించబడి ఉంటుండేది. ఇక్కడ పార్కుగా ఏర్పాటు చేయాలని గతంలో పంచాయతీపాలకులు, అధికారులకు, మున్సిపాలిటీ మిగతా 2లో

## ఆకస్మికంగా బస్టాండ్ తనిఖీ చేసిన ఆర్టీసీ జోనల్ చైర్మన్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్:** నెల్లూరు నగరంలోని శ్రీ పొట్టి శ్రీరాములు బస్టాండ్‌ని ఆకస్మికంగా నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పరిశీలించారు.అధికారులతో మాట్లాడి మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఇక్కడికి రావడం జరిగిందని, 200పైగా బస్సులు వివిధ ప్రాంతాలకి, వివిధ జిల్లాలకు ప్రయాణిస్తుంటాయని, ప్రజలు కూర్చోవడానికి తగిన కుర్చీలు లేవని నాశరకంగా ఉన్నాయని, ఎమ్మార్పీ రేట్లకే అమ్ముతున్నారా లేదా అనే విషయాన్ని వ్యాపారస్తుల దగ్గరే అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. పరిసరాల పరిశుభ్రత ఇంకొంచెం మెరుగుపడాల్సిన అవసరం ఉందని టాయిలెట్స్ కానీ, ప్రధానంగా ట్రాఫిక్ సమస్యను కూడా పరిష్కరించాలని ఇంతకుముందు ఎస్పీ గారిని కోరారని,మారుమూల ప్రాంతాలకు కూడా మరిన్ని బస్సులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శివ కేశవ్, సునీల్ సుబ్బరాజు చిలకా ప్రవీణ్ కుమార్ ముని చైతు బండారు సురేష్ నాయుడు పాల్గొన్నారు.



## లైబ్రేరియన్‌లేని గ్రంథాలయం

### 15సంవత్సరాలుగా ఇన్‌చార్జ్‌తోనే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని జిల్లా గ్రంథాలయ శాఖా గ్రంథాలయం ఒకటిన్నర దశాబ్దకాలంగా లైబ్రేరియన్ లేకుండానే ఇన్‌చార్జ్ తోనే కొనసాగిస్తున్నారు. 2009లో ఇక్కడ లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న ఏ.గోవిందరెడ్డి రిటైర్ అయ్యారు. నాటినుండి ఓంకారం శ్రీనివాసరాజు అనే లైబ్రేరియన్ మర్రిపాడు, సంగం, ఏఎస్‌పేటల్లో రెగ్యులర్ లైబ్రేరియన్‌గా, ఆత్మకూరు గ్రంథాలయ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. రెవిన్యూ డివిజన్ కేంద్రం, నియోజకవర్గకేంద్రం, వివిద శాఖల డివిజన్‌కేంద్రంగా, మండల కేంద్రంగా కొనసాగుతున్న ఆత్మకూరులో గ్రంథాలయానికి గ్రంథబాంధాగారి లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిలువెత్తుసాక్ష్యంగా ఉంది. దశాబ్దాల తరబడి ఆత్మకూరు గ్రంథాలయానికి స్వంత భవనం లేకుండా అద్దెభవనం కొనసాగుతుండగా నాలుగేళ్ళ క్రితం ఇందిరాగాంధీ మహిళా మండలి భవనాన్ని నిర్వాహకులు గ్రంథాలయానికి అప్పగించారు. అయితే లైబ్రేరియన్ మాత్రం ఇన్‌చార్జ్‌గా శ్రీనివాసరాజును కొనసాగిస్తున్నారు. శ్రీనివాసరాజు విధినిర్వహణలో చిత్తశుద్ధిగా వ్యవహరిస్తుంటారు. కానీ ఆయనను ఆత్మకూరుకు బదిలీ చేయాలని పలువురు కోరుతుండగా ఆత్మకూరు గ్రంథాలయం బిక్యాటగిరిలో ఉందంటున్నారు. డివిజన్ కేంద్రంగా అనేక కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రవేటుపరంగా దాదాపు 30 విద్యాసంస్థలు, అదీగాక ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, గురుకుల తదితర విద్యాసంస్థలుండగా ఆత్మకూరు గ్రంథాలయాన్ని ఏ కేటగిరిగా మార్చకపోవడం విశేషం. అదీగాక ఆత్మకూరు గ్రంథాలయంలో వేలకొద్ది అన్ని రకాలు పుస్తకాలున్నాయి. అన్నివర్గాలకు అవసర మైన అన్ని పుస్తకాలున్నాయి. జిల్లాలో దాదాపు 50 శాతం లైబ్రేరియన్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా అటు ప్రభుత్వం, ఇటు జిల్లా గ్రంథాలయసంస్థ లేదా ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఆత్మకూరు గ్రంథాలయాన్ని ఏగ్రేడ్‌గా మార్చాలని, రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమించాలని కోరుతున్నారు.

# పార్కు పనులేమాయే.. కేటాయించిన నిధులేమాయే.!

(మొదటిపేజీ తరువాయి)

అయ్యాక పాలకులు, అధికారులకు ఆప్రాంతవాసులు వినతి పత్రాలు సమర్పిస్తూనే ఉన్నారు. 2015లో ఎస్సీ,ఎస్టీసబ్‌ప్లాన్ నిధులు 98లక్షలరూపాయలను పార్కు ఏర్పాటుకు కేటాయిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. కాగా పార్కు పనులు చేపట్టనేలేదు. మరి ఆ నిధులేమయ్యాయో, ఎలా దారిమళ్ళించారో అని పలువురు నాటినుండి ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ళ తరువాత మళ్ళీ ఆప్రాంత యువత ఈవిషయాలన్నింటిని అధికారులవద్ద ఏకరువుపెట్టి పార్కు పనులు చేపట్టాలని కోరసాగారు. మున్సిపాలకులు, అధికారులు, శాసనసభ్యులు తదితరులందరికీ వినతిపత్రాలు ఇచ్చారు. ఈపార్కు నిర్మాణానికి 16లక్షలరూపాయలు కేటాయిస్తూ మున్సిపల్ తీర్మానం చేశారు. పనులు ప్రారంభిస్తారని ఆప్రాంతవాసులు ఆశపడ్డారు. కానీ పనులు చేపట్టకపోగా ఆ నిధులు ఏమయ్యాయో అని ప్రశ్నిస్తున్నారు. పార్కుకు ప్రతిపాదించబడిన స్థలం మాత్రం వ్యర్థాలతో నిండుకొని జనాలు బహిర్భూమి గా వాడుకుంటూ కన్పిస్తోంది. ఆత్మకూరును గతంలో అనూహ్యంగా అభివృద్ధిచేసిన ఆనం రామనారాయణరెడ్డి ఈదపా ఆత్మకూరు శాసనసభ్యులు గా ఎన్నికై రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా కొనసాగుతున్నారు. ఈదపా కూడా ఆత్మకూరును అనూహ్యంగా అభివృద్ధిచేయాలని బోలెడుప్రణాళి కలతో ముందుకెళుతున్నారు. ఆయన ఈ పార్కు విషయమై పరిశీలించి దృష్టి సారించి పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని 12, 13వార్డుల ప్రజలు కోరుతున్నారు. అదిగో పార్కు, ఇదిగో నిధులు అంటూ దశాబ్దాలతరబడి పాలకులు, అధికారులు ఇక్కడి జనాలను మభ్యపెడుతున్నారని, ఇప్పటికైనా పార్కు ఏర్పాటుకు కార్యాచరణకు పూనుకోవాలని వారంతా కోరుతున్నారు.

# ఎమ్మెల్యేలతో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి భేటి





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పెన్నా డెల్టా ఛైర్మన్‌గా ఎన్నికైన జెట్టి రాజగోపాల్ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్యకృష్ణా రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. రైతుల సమస్యలపై అవగాహన వున్న రాజగోపాల్ రెడ్డి పెన్నా డెల్టా ఛైర్మన్ ఏకగ్రీవం గా ఎన్నికైన కావడం ఎమ్మెల్యే జెట్టి రాజగోపాల్ రెడ్డిని ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కావ్య కృష్ణా రెడ్డి అభినందించారు. పెన్నా డెల్టా పరిధిలోని సాగునీటి కాలువల ఆధునీకరణకు కృషి చేయాలని సూచించారు. ఆయకట్టు రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఆయకట్టు పరిధిలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కావ్య కృష్ణా రెడ్డిను కలిసిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, టిడిపి యువ నాయకులు బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి వున్నారు.

# అనికేపల్లిలో వైసీపీ నేత భారీ భూకుంభకోణం

## త్వరలో ఆధారాలతో సహా బయటపడతాం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్:** వెంకటాచలం మండలం అనికేపల్లి పంచాయతీ పరిధిలో గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భారీ భూకుంభకోణంపై సోమవారం స్థానికంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుకు హాజరైన తహసిల్దార్ శ్రీనివాసులుని గొలగమూడి, అనికేపల్లి గ్రామస్తులతో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారించి భూ కుంభకోణానికి పాల్పడిన వైసీపీ నేత కోడూరు ప్రదీప్ కుమార్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఆక్రమణకు గురైన చాకలి చెరువు కింద ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరిన గ్రామస్తులు అనికేపల్లి పంచాయతీ నాగులవరం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 3 లో చాకలి చెరువు కింద ఉన్న ప్రభుత్వ భూమిని గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నేత కోడూరు ప్రదీప్ కుమార్ రెడ్డి మరి కొందరితో కలిసి స్వాహా చేసిన మాట వాస్తవం కాదా. సర్వే నెంబరు 3 లో చాకలి చెరువు కింద 27.75 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆనాటి రెవెన్యూ అధికారులతో కలిసి కుమ్మక్కై మరీ ప్లాట్లు వేసిన ఆ వైసీపీ నేత నకిలీ పట్టాలు సృష్టించి విక్రయించుకున్నాడు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారి సారథ్యంలో గ్రామస్తులతో కలిసి తాము వైసీపీ నేత కోడూరు ప్రదీప్ కుమార్ రెడ్డితోపాటు వైసీపీ నేతలు చేసిన భూకుంభకోణాలపై అనేక పోరాటలు చేశాం. అక్షరాల చాకలి చెరువు కింద ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ భూమిని రూ.20కోట్ల రూపాయలకు పైగా విక్రయించుకున్న మాట తనకే కాదు.. గ్రామస్తులకు తెలుసు రూ.20 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని దోచుకున్న వైసీపీ నేతపై అధికారులు చర్యలు తీసుకోవాలి. చాకలి చెరువు కింద ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమంగా ప్లాట్లు వేసి నకిలీ పట్టాలు సృష్టించి అమ్ముకున్న వైసీపీ నేతపై, ఆనాడు సహకరించిన రెవెన్యూ అధికారులపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయించాలని గ్రామస్తుల తరపున డిమాండ్ చేస్తున్నాం. 20 ఎకరాల ప్రభుత్వ భూమిని మింగేసి రూ.20 కోట్ల రూపాయలకు అమ్ముకున్న వైసీపీ నేతపై చట్టపరమైన చర్యలు తీసుకోండి.

**ప్రభుత్వ భూములు స్వాహా చేయడంలో** ఆ **వైసీపీ నేత దిట్టా**

త్వరలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మరికొన్ని భూకుంభ కోణాలు కూడా బయట పెడతాం. 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్లాట్లు వేసి నకిలీ పట్టాలు సృష్టించి అమ్ముకున్న వైసీపీ నేతే మిగిలిన 7.75 ఎకరాల ప్రభుత్వ భూమిలో జగనన్న లేఅవుట్ వేశారు. 7.75 ఎకరాలలో వేసిన జగనన్న లేఅవుట్ లో అర్హులకు కాకుండా అనర్హులకు ఇళ్ల స్థలాలు కేటాయించి అర్హులకు అన్యాయం చేసిన మాట వాస్తవం కాదా. ఇళ్ల స్థలాల కేటాయింపులో అర్హులకు జరిగిన అన్యాయంపై టీడీపీ ఆధ్వర్యంలో ఆనాడు అనేక పోరాటాలు చేశాం. జగనన్న లేఅవుట్ లో జరిగిన ఇళ్ల స్థలాల కేటాయింపులో అన్యాయానికి గురైన అర్హులకు న్యాయం చేసి, ఇళ్ల స్థలాలు మాటున జరిగిన అవినీతి, అక్రమాలపై కూడా క్షేత్రస్థాయిలో అధికారులు విచారణ జరిపించి, అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అనికేపల్లి, గొలగమూడి టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 263 అర్జీలు**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 263 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 127, మున్సిపల్‌శాఖకు సంబంధించి 21, సర్వేకు 12,



పంచాయతీరాజ్‌శాఖకు 16, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 7 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, డ్వామా, హౌసింగ్, ఐసిడిఎస్ పీడీలు నాగరాజు కుమారి, గంగాభవాని, వేణుగోపాల్, సుశీల, డిటిసి చందర్, డిఇఓ బాలాజీరావు, జలవనరుల శాఖ ఎస్ఈ దేశ్ నాయక్, పాల్గొన్నారు.

## ప్లాట్ల అపరిశుభ్రంగా ఉంచుకుంటే కమిషనర్‌కి ఫిర్యాదు

**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్:**

19వ డివిజన్, శ్రీనగర్ కాలనీలో, ప్లాట్ల యజ మానులు వారి స్థలాన్ని అపరిశుభ్రంగా ఉంచు కోవడం వలన స్థలాల్లో, నీరు చేరి, పిచ్చి మొక్కలు, దోమలు విపరీతంగా పెరిగి పోవడంతో సచివాలయ సిబ్బందికి తెలిపి ఆయిల్ బాల్స్ వేయించడం జరి గింది. ప్లాట్ల యజమానులు వారి స్థలాన్ని అపరిశుభ్రంగా ఉండడం వల్ల పందులు చెత్త చదరం చేరడం , దుర్గంధమైన వాసన రావడం వలన ప్రజలు డెంగీ మలేరియా, సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారనీ. ఎవరైతే ఫ్లాట్ల యజమానులు అపరిశుభ్రంగా ఉంచుకుంటారో వారి మీద కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందినీ అని బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ అన్నారు.



## పుట్టుకతో లోపాలున్నవారికి ప్రభుత్వ సేవలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని జిల్లాప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఉన్న బాల భవిత కేంద్రంలో పుట్టుక తో ఏదేని లోపాలున్న వారికి వైద్యసేవలందిస్తు న్నామని ఈకేంద్ర వైద్యాధి కారి తెలిపారు. కొందరికి వంకరపాదాలు, గ్రహణ మొర్రి, తదితర 12 లోపాలుంటాయన్నారు. అలాంటి వారికి ప్రభుత్వ బాల భవిత కేంద్రంలో వైద్యసేవలు లభిస్తాయన్నారు. పురిటిబిడ్డలనుండి 18సంవత్సరాలలోపు వారికి ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. న్యూరల్‌ట్యూబ్ డిఫెక్ట్‌లు, డౌన్‌సిండ్రోమ్, గ్రహణమొర్రి, వంకరపాదాలు, పుట్టుకతోనే వినికిడిలోపం, సంక్రమిత కంటిపొర, గుండెసంబంధిత వ్యాధులు, నాడీమండల సమస్యలు, జ్ఞానపరంగా అభివృద్ధిలో ఆలస్యం, మాటలు సరిగా రాకపోవడం తదితర సమస్యలకు చికిత్స అందిస్తామన్నారు. ఈ కేంద్రంలో చిన్నపిల్లల వైద్యులు, వైద్యాధికారి, డెంటల్ వైద్యులు, సామాజిక కార్యకర్తతోపాటు మానసికంగా అభివృద్ధిలేని పిల్లలకు విడతలవారీగా సైకాలజిస్ట్ కౌన్సిలింగ్ చేస్తారన్నారు. శారీరక ఎదుగుదల లోపాలున్నవారికి ఫిజియోథెరపి సౌకర్యం కూడా ఉందన్నారు. ల్యాబ్ సౌకర్యంతోపాటు కంటివిభాగం, స్టాఫ్‌నర్సులు కూడా ఉన్నారని, అవసరమైన వారు ఈ బాలభవితకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



## రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడికి జైలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** 2021లో కార్వేటి నగర్ మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నిందితునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.4500 జరినామ విధించినట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్వేటినగరం 686/2021 304, 338,337, 279 నిందితుడు పేరు పి.సురేష్ సదాశివయ్య కండ్రిగ గ్రామం, ఏర్పేడు మండలం, వారిణి ఫస్ట్ క్లాస్ పుత్తూరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వారు నిందితుడికి రెండు సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష విధించారు. జరిమాన రూ.4,500లు విధించినట్లు ఆయన తెలిపారు.

## ఐఎంఏఎస్‌డబ్ల్యుసి, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా డాక్టర్ యుగంధర్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇండియన్ మెడికల్ అసోషియేషన్ (ఎస్‌డబ్ల్యుసి)స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబరుగా డా ఇ.యుంగంధర్‌ను నియమించారు.గత రెండు సంవత్సరాలుగా పలమనేరు ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న డా.ఇ.యుంగంధర్ చేసిన సమాజ సేవలు ఫ్రీ మెడికల్ క్యాంప్స్, డాక్టర్ల న్యాయమైన డిమాండ్ల కొరకు పోరాటం, డాక్టర్స్‌కు నెలవారి (సీఎంఈ) కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్ నిర్వహించారు. దీనిని గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోషియేషన్ శాఖ గత నెల నవంబరు 23వ తేది గుంటూరు నందు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి బెస్ట్ ప్రెసిడెంట్‌గా అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోషియేషన్ శాఖ (ఎస్‌డబ్ల్యాసి) స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబరుగా నియమించారు. పలువురు వైద్యులు ప్రముఖులు డాక్టర్ యుగంధర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయల విక్రయం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను సోమవారం మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో పిఆర్‌పి భువ నేశ్వరి స్టాల్‌ను ఏర్పాటు చేసి కూరగాయలు విక్రయించారు. ఆమె మాట్లాడుతూ రసాయ నిక ఎరువులకు బదులుగా ఘన జీవామృతం ద్రవ జీవామృతంతో పండించి వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శివకుమార్, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, ఎంపీసీ రెడ్డి కుమారి, అరుణ, ఐసిఆర్‌పిఎస్ భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, గంగోజమ్మ, గంగులమ్మ, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి నూతన ట్రాక్టర్ మంజూరు



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**మండలంలోని తుమ్మలగుంట గ్రామపంచాయతీకి సోమవారం నూతన ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే నాని అందజేశారు. స్వయంగా ఎమ్మెల్యే ట్రాక్టర్‌కు పూజలు చేసి కొంత దూరం డ్రైవింగ్ చేసి పంచాయతీ సర్పంచ్, కార్యదర్శికి అందజేశారు. గత ప్రభుత్వంలో పంచాయతీ అభివృద్ధి కుంటుపడిందని, పంచాయితీ ఉందని పూర్తిగా మర్చిపోయారని సర్పంచులు ఎంపీటీసీలు వాపోయినారు. కూటమి ప్రభుత్వం తుమ్మల గుంటను అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తుందన్నారు.

## ఎమ్మెల్యే థామస్ సమక్షంలో టీడిపిలోకి మాజీ సర్పంచ్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇనాం కొత్తూరు పంచాయతీ మాజీ సర్పంచ్ పుల్లూరు ఢిల్లీ రెడ్డి సోమవారం ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ సమక్షంలో చేరారు. ఎమ్మెల్యే ఢిల్లీ రెడ్డి కితెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథరెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కె.చంగల్రాయ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి బి రమణారెడ్డి, ఇనాం కొత్తూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు పి ధర్మారెడ్డి, నాయకులు మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## కార్మికుల ఆందోళనపై అధికారుల నిర్లక్ష్యం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ఆర్టీసి డిపో అధికారుల అవకతవకలపై కార్మికుల ఆందోళనపై ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడం దారుణమని ఎస్డబ్యుఎఫ్ నాయకులు ఆరోపించారు. పన్నెండు రోజులుగా ఆందోళన చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవమరిస్తున్నన్లు ఆరోపించారు. డిపోమేనేజన్ పక్షపాతంతో కార్మికులపై చర్యలు తీసుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. గూడూరుడిపో కండక్టర్,డ్రైవర్లు అక్రమ సస్పెన్షన్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రోజు దీక్షల్లో మహిళా సభ్యులైన వినీల, వి.రుక్మిణమ్మ, ఎస్.డి జబీనలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.రాము, కె.ఎస్.మణ్యం, జి.వి.రమణయ్య, ఎన్.ఎం.కృష్ణ, డి.శ్రీధర్, ఏ.అంకయ్య, ఎస్.కె.బాషా, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.రమణయ్య, యస్.సురేష్, గుర్రం రమనయ్య, ఆటో కార్మిక సంఘం నాయకులు వి.భాస్కర్ రెడ్డిలు పాల్గొన్నారు.



## ఘనంగా నరువి హాస్పిటల్స్ వ్యవస్థాపక దినోత్సవం



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర సమీపంలోని తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాలో గల నరువి హాస్పిటల్స్ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పహ నరువి హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జీవీ సంపత్ పాల్గొన్నారు. వాతావరణం మార్పులు వల్ల ఏర్పడే వ్యాధుల రివర్స్ కు సమాజం సహకరించాలని నరువి హాస్పిటల్స్ చైర్మన్డాక్టర్ జీవి సంపత్ పిలుపునిచ్చారు. వేలూరులోని నాణ్యమైన మెరుగైన నాణ్యమైన చికిత్సను అందించే నరువి హాస్పిటల్స్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో సహజ వనరులను పరిరక్షించడం, ప్రపంచ సామరస్యాన్ని పెంపొందిచడం, మతపరమైన సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడం, మత్తుపదార్థాలను వ్యతిరేకించడాన్ని వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాన అంశాలుగా నిలిచాయి. నరువి హాస్పిటల్స్ ఛైర్మెన్, వ్యవస్థాపకుడు డాక్టర్ జీవి సంపత్ పలు అంశాలకు సంబంధించి నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పు కోసం అవకాశం ఉన్నచొట్ల మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. దీంతో ప్రపంచ హానికరమైన ప్రభావాలను రివర్స్ చేయాల్సిన సమయం ఆసన్నమైందని, దీని వల్ల సహజ నీటివనరుల క్షీణతను తగ్గించవచ్చునన్నారు. దీనికి గాను తమిళనాడు ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేపడుతుండగా, నరువి హాస్పిటల్స్ తన వంతు సహకారం అందజేస్తూ నీటి వనరులను సంరక్షిస్తోందని తెలిపారు. దీంతో పాటు మత్తుపదార్థాలను ఉపయోగాన్ని అణిచివేత దిశగా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరువి హాస్పిటల్స్ వైస్ ఛైర్ పర్సన్, అనితా సంపత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్, జనరల్ మెడిసన్ హెడ్ డాక్టర్ కురియన్ థామస్, ఈఎన్టీ హెడ్ డాక్టర్ మేరీ కురియన్, న్యూరాలజీ హెడ్ డాక్టర్ చిత్రాంబలం, జనరల్ మెడిసన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ గుణశేఖరన్, ఇతర డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ విద్య వందన సమర్పణ చేశారు.

## సాయి విద్యానికేతన్‌లో ఘనంగా గణిత దినోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ మాట్లాడుతూ గణిత మేధావి ప్రపంచం మెచ్చిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం గణిత దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. పిల్లలు అనేక రకాల గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. గణితం సబ్జెక్టు పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి గణితంను నిజజీవితంలో అలవాటు చేసుకోవాలన్నారు. గణిత ప్రాజెక్టులలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున మాట్లాడుతూ సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యారులకు ఓవర్ ఆల్ డెవలప్మెంట్ అనే కాన్సెప్ట్‌తో అన్ని విషయాలలో అవగాహన ఉండాలన్నారు. ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు మోహాశీనా, భానుప్రియ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతవరం గ్రామంలోని రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ రైతు దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులను వరి పొలాల్లోకి తీసుకెళ్ళి రైతు యొక్క గొప్పతనాన్ని వివరించారు.వరి పొలంలో విద్యార్థుల యొక్క నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ యల్లసిరి బాల చెన్నయ్య మాట్లాడుతూ మన 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన ఈ రోజు జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చరణ్ సింగ్ చేసిన రైతు ఉద్యమాలు గురించి విద్యార్థులకు మరియు రైతులకి వివరించారు. అంతే కాకుండా అందరూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించి ఈ పర్యావరణాన్ని కాపాడాలని రైతులందరిని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా కలుగు ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రేస్ స్కూల్ ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య, కరస్పాండెంట్ యల్లసిరి బాల చెన్నయ్య, రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## చియ్యవరం మాజీ సంఘమిత్రపై పోలీస్ ఫిర్యాదుకు సిఫార్సు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:**మండలంలోని చియ్యవరం గ్రామంలో స్త్రీనిధి నిధుల రికవరీ క్యాంప్‌ను అధికారులు నిర్వహించారు. ఈ గ్రామంలో గతంలో పనిచేస్తున్న సంఘమిత్రలు బ్యాంక్ స్త్రీనిధి రుణాలు సభ్యుల వద్ద కట్టించి బ్యాంక్‌కు జమ చేయలేదని ఆరోపణలు రావడంతో అప్పట్లో వెలుగు పిడి విచారణ కమిటీని వేసి గ్రామంలో విచారణ చేసి ఇద్దరు సంఘ మిత్రలు కలిసి సుమారు రూ.2.16కోట్లు నిధులు దుర్వినియోగం చేసినట్టు తేల్చారు. అయితే అందులో ఇప్పటి వరకు కేవలం రూ.54లక్షలే వారు చెల్లించినట్టు అధికారులు తేల్చారు. ఇవాళ స్త్రీనిధి జిల్లా అధికారులు గ్రామానికి విచ్చేసి మహిళలుతో సమావేశమయ్యారు. వారు స్త్రీనిధి రుణాల్లో ఇంకా సుమారు రూ.13లక్షలు దుర్వినియోగం అయిన నిధులు ఉన్నాయని అధికారులు తెలిపారు. అందుకు మహిళలు నిధులు దుర్వినియోగం చేసిన మాజీ సంఘమిత్రలపై చర్యలు తీసుకోవాలని కోరగా విచారణ నివేదికపై అధికారులకు పంపించామని గ్రామ సంఘం బైలా అనుసరించి గ్రామానికి చెందిన డబ్బు దుర్వినియోగం అయ్యింది కాబట్టి గ్రామసంఘం సిబ్బందిపై చర్యలు తీసుకునే అధికారం గ్రామ సంఘం సభ్యులకే ఉంటుంది. వారికి ఇచ్చిన గడువు లోపు రికవరీ చెల్లించలేదు కనుక గ్రామ సంఘం వారే పోలీసులకు ఫిర్యాదు చేసే అధికారం ఉన్నందున ఆ ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందుకు గ్రామస్థులు అందరూ అంగీకరించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఏజిఎంలు హేమంత్ కుమార్, మునిరత్నం, తొట్టంబేడు ఏపీఎం ఇందిరాగాంధీ, స్త్రీనిధి మేనేజర్లు వనజ, మురళీకృష్ణ, మల్లేశ్వరయ్య, స్థానిక నాయకులు కృష్ణయ్య, వెంకటరమణ, రాజనాల, పెంచలయ్య, అలంకార్‌లు పాల్గొన్నారు.



## ఎల్లంటి కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణము పాత హరిజనవాడకు చెంది న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఎల్లంటి శ్రీనివాసులు మృతి చెందారు విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి వారి గృహానికి వెళ్లి భౌతిక కాయని దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులనుఅడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కేసిఏ క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో విట్స్ కాలేజీ పక్కన పోలీస్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న షాప్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో కావలి స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కే. సి. ఏ. క్రికెట్ టోర్నమెంట్స్ జనవరి 5వ తేదీ ఆదివారం నుండి కే. సి. ఏ.క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంటు కావలి, ఉదయగిరి, కందుకూరు, నియోజకవర్గం పరిధిలో క్రీడాకారులు ఈ టోర్నమెంట్ లో పాల్గొనుటకు అర్హులని ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన అభ్యర్థులు ఎంట్రీ ఫీజు 1499 ఫోన్ పేగా ద్వారా కానీ గూగుల్ పే ద్వారా గాని చెల్లించి బుక్ చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా లక్ష రూపాయలు రెండో బహుమతిగా 50,000 మూడవ బహుమతిగా 25000 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 93966 82200. 701 3887808. 9494 74 5656. అను ఫోన్ నెంబర్లను సంప్రదించవలసిందిగా వారు తెలియపరిచారు.

### ఇళ్ల మధ్య వేబ్రిడ్జిని

## తొలగించాలని స్థానికుల ఆందోళన



**పొదలకూరు మేజర్ న్యూస్ :** నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన పట్టణంలోని మనుబోలు రోడ్డులో ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన వే బ్రిడ్జిని అక్కడి నుంచి తొలగించాలని స్థాని కులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం నాడు ఇళ్ల మధ్య వే బ్రిడ్జి ను తొలగించమని కోరారు ఈ సందర్భంగా స్థానికులు మా ట్లాడుతూ ఈ వేబ్రిడ్జి వల్ల నిత్యం ప్రమాదాలు జరగడమేకాక అధిక లోడుతో వస్తున్న లారీల వల్ల రోడ్డు సైతం దెబ్బతింటుందని వాపోయారు. పలుమార్లు అధికారులకు ఆర్జీలు సమర్పించిన ఏ ఒక్క అధికారి పట్టించుకోలేదని ఆరోపించా రు. విద్యార్థులు స్కూళ్లకు పోవాలన్నా, స్థానికులు బయటకు వెళ్లాలన్నా ఆ వేబ్రిడ్జి వద్ద ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని భయమేస్తుందన్నారు. ఈ సమస్యపై వారం క్రితం జిల్లా కలెక్టర్కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలి పారు. నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు లోడుతో అటువైపు తిరుగుతుండడంతో ప్రమా దాలకు నిలయంగా మారిందన్నారు. ఇదేమని అడిగితే లారీ డ్రైవర్లు గొడవకు దిగుతున్నా రన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇళ్ల మధ్య ఉన్న లారీ కాటాను ఊరికి దూరంగా మార్చి ప్రజలకు ఇబంది లేకుండా చేయాలని వేడుకుంటున్నారు.

# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సౌత్ ఆములూరు నందు సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా మాట్లాడుతూ క్రిస్మస్ అనగా క్రీస్తుని ఆరాధించుట సర్వ మానవాళి పాపపరిహారార్థం ఏసుక్రీస్తు ప్రభువు ఈ లోకంలో జన్మించడం జరిగిందని ఆయన జెరూసలేం లోని బెత్లెహేము అనే గ్రామంలో అందరూ ఆరాధించుటకు అనుకూలముగా పశువుల పాకలో జన్మించారని ప్రభువు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని పిల్లలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయిని హెప్సీ. విద్యుల్లత క్రిస్మస్ విశిష్టతను గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. వారు విద్యార్థులకు నేర్పిన క్రిస్మస్ సంబరాల నృత్యాలు అందరిని చక్కగా ఆకట్టుకున్నాయి. విద్యుల్లత క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని విద్యార్థులందరికీ శుభదిన్ భోజన్, కేకులు పంచిపెట్టారు. ఉపాధ్యాయులు ఎం. మురళి మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటేనని కులమతాలకు అతీతంగా అందరూ భారతదేశంలో సోదర భావం



తో ఉన్నారని తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు వచ్చింది.. క్రిస్మస్. వచ్చింది.. తెచ్చింది... పండుగ... తెచ్చింది.. అంటూ చేసిన నృత్యాలు అందరినీ అబ్బురపరిచాయి. శాంతా క్లాస్ వేషధారణతో పిల్లలు అలరించారు. పై కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఆర్. సువార్త, వైస్ చైర్మన్ వి.గిరిజ కుమారి ఉపాధ్యాయులు కె.వసంతలక్ష్మి, బి. కృష్ణవేణి, బి. నాగరాజు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పదకొండు మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజక వర్గ పరిధిలోని 11 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు రూ. 11.18 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోమవారం పంపిణీ చేసారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నామని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఎన్ డి ఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మీ కుటుంబానికి ఆసరాగా, ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతా వాది మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని బాధిత కుటుంబాల తరపున సీఎంకు మంత్రి ఆనం ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### కాలనీ ఇచ్చారు పట్టాలు

## మరిచారు గిరిజనుల ఆవేదన

**కొడవలూరు మేజర్ న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామం మజారా తపతోపు నందు గిరిజన కాలనీ ఇచ్చి పట్టాలు మరిచిన కారణంగా ఈరోజు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆదేశాలతో కొడవలూరు మండల తాసిల్దార్ గారికి 70 కుటుంబాలు గిరిజనులు వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలనీవాసులకు కాలనీ మంజూరు చేసి పట్టాలు ఇవ్వని దానివల్ల ప్రభుత్వం నుంచి వచ్చే గృహ నిర్మాణ పథకం అమలు కావడం లేదని వీరికి రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వీలు లేకుండా పోయిందని మండల తాసిల్దార్ వెంటనే స్పందించి వీరికి పట్టాల మంజూరు చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మంది పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి కరకటి మల్లికార్జున మయూరి సిద్ధార్థ బాబి మోహన్ రావు గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు.

### రామిశెట్టి సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు విద్యా ఉపకరణాలు పంపిణీ.

**బోగోలు మేజర్ న్యూస్:** బోగోలు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండ బిట్రగుంట నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దులూరి ప్రసాదరావు ఆధ్వర్యంలో రామిశెట్టి సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు విద్యా ఉపకరణాలు, మీల్స్ ప్లేట్స్, పాఠశాలకు మెగామైకు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశము లో మండల విద్యాశాఖ అధికారులు పి.పి నరసింహారావు, ఎం జయమ్మ మాట్లాడుతూ దాతల సహకారముతో పాఠశాలను ఉన్నత స్థాయికి తీసుకు వెళ్తున్న ప్రధానోపాధ్యాయులను అభినందించారు. ట్రస్ట్ చైర్మన్ రామిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ తన కష్టార్జితంలో కొంత భాగం విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నానని తద్వారా తృప్తి చెందుతున్నానని, భవిష్యత్తులో అనేక మంచి కార్యక్రమాలు రూపొందిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో




ట్రస్టు కన్వీనర్ మెతుకు రాజేశ్వరి, విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డి మధు, యు కౌసల్య సహెూపాధ్యాయిని డేగా. విజిత మహాజన సైన్యం జాయింట్ సెక్రటరీ కె శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కును

## అందజేసిన మంత్రి ఆనం

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ :** ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామానికి చెందిన కంకణాల లక్ష్మీదేవమ్మ అనే బాధిత మహిళకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఆరోగ్యం సరిగా లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతు బాధపడుతున్న బాధిత మహిళ గ్రామ టిడిపి నాయకుడు పులిమి సుధాకర్ రెడ్డి కి తెలియజేయడంతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ద్వారా 1,20,583 రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు ఈ మేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు సీఎం సహాయ నిధి ద్వారా చెక్కును అందజేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆఫర్ల లింక్‌ల పట్ల జాగ్రత్త వహించండి ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ

## డిజిటల్ అప్పులిచ్చే అనాధికృత యాప్స్ ను నమ్మకండి

**పొదలకూరు మేజర్ న్యూస్ :** ఆఫర్ల లింక్ ల పట్ల, డిజిటల్ అప్పులిచ్చే అనాధీకృత యాప్స్, మోసపూరిత లాటరీ స్కీములు పట్ల జాగ్రత్త వహించాలని ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి షేక్ అహ్మద్ అన్నారు. సోమవారం బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని పంచేడు గ్రామ ఎస్సీ కాలనీలో పొదలకూరు ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత , పొదుపు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి షేక్. అహ్మద్ మాట్లాడుతూ ఆర్బీఐ వారి సౌజన్యంతో పొదలకూరుకి చెందిన ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు బ్యాంక్ సేవలు, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమలో భాగంగా పలు రకాల బ్యాంకు పథకాలు, సేవల పై సంపూర్ణ అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన పోస్టర్లు చూపరులను ఆకొట్టుకున్నాయి. సంస్థ రిసోర్స్ పర్సన్స్ ,కె. వెంకటేశ్వర్లు,ఎ. చంద్రశేఖర్ మాట్లాడుతూ పొదుపు అవసరం , సైబర్ నేరాలపై బ్యాంక్ ప్రతినిధులమంటూ అపరిచితుల నుంచి వచ్చే మేసేజ్‌లు, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. ఫోన్‌కు వచ్చే ఓటీపీ, డెబిట్ కార్డుల పిన్, సీవీవీ వంటి నంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. అలాంటి గోప్యతా వివరాలను బ్యాంకులు అడగవని గుర్తించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు




ఖాతాదారులకు అందిస్తున్న ప్రత్యేక పథకాలు, సేవలను ఖాతాదారులకు వివరించారు. వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలను ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. నగదు రహిత లావాదేవీలు నిర్వహించడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదుల వ్యవస్థను ఉపయోగించుకొని సత్వర సక్రమ ఆర్థిక సేవలను పొందాలన్నారు. బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు వీఏఓ సునీత , బ్యాంకు ఖాతాదారులు, స్థానికులు పాల్గొన్నారు.



## శ్రీ పొట్టి శ్రీరాములు బస్టాండ్ (ఆత్మకూరు బస్టాండ్) ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్టీసీ జోనల్ చైర్మన్.

**నెల్లూరు, మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని శ్రీ పొట్టి శ్రీరాములు బస్టాండ్ ని ఆకస్మికంగా నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఇక్కడికి రావడం జరిగిందని,200 పైగా బస్సులు వివిధ ప్రాంతాలకి ,వివిధ జిల్లాలకు ప్రయాణిస్తుంటాయని, ప్రజలు కూర్చోవడానికి తగిన కుర్చీలు లేవని నాశరకంగా ఉన్నాయని, ఎమ్మార్పీ రేట్లకే అమ్ముతున్నారా లేదా అనే విషయాన్ని వ్యాపారస్తులు దగ్గరే అడిగి తెలుసుకున్నారు , ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. పరిసరాల పరిశుభ్రత ఇంకొంచెం మెరుగుపడాల్సిన అవసరం ఉందని టాయిలెట్స్ కానీ, ప్రధానంగా ట్రాఫిక్ సమస్యను కూడా పరిష్కరించాలని ఇంతకుముందు ఎస్పీ గారిని కోరారని, మారుమూల ప్రాంతాలకు కూడా మరిన్ని బస్సులు వేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శివ కేశవ్, సునీల్ సుబ్బరాజు చిలకా ప్రవీణ్ కుమార్ ముని చైతు బండారు సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ప్రహరీ గోడ, వాటర్ ట్యాంక్లను పగలగొట్టిన వ్యక్తుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి...

**పొదలకూరు మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక డిఎన్ఆర్ జెడ్పి బాలికల స్కూల్‌లో గత రెండు రోజులు క్రితం ప్రహరీ గోడ, వాటర్ ట్యాంకర్లను కొంతమంది వ్యక్తులు పగలగొట్టారు. సోమవారం నాడు నెల్లూరు జిల్లా పిడిఎస్ అధ్యక్షుడు సునీల్, నవ్యంధ్ర ఎమార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం, పగలగొట్టిన స్థలాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ప్రహరీ గోడ, వాటర్ ట్యాంక్లను పగలగొట్టిన వ్యక్తులు పైన కఠిన చర్యలు తీసుకోవాలినీ వాళ్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆధూరి రత్నం ,నరసింహులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ గా బాధ్యతలు స్వీకరణ



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని గా డాక్టర్ సుజాత సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆమె గతంలో వైద్య ఆరోగ్యశాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా అనంత పురం జిల్లా ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేశారు. అనంతరం డిప్యూటీ సివిల్ సర్జన్ పదోన్నతి పొందారు. అనంత పురం జిల్లా ఆత్మకూరు రూరల్ హెల్త్ సెంటర్ లో డిప్యూటీ సివిల్ సర్జన్ గా పనిచేస్తూ పదోన్నతి మీద శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.

## విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ రైతు సంఘం నాయకులు ధర్నా..



**జలదంకి, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలానే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా రైతులపై భారం మోపుతుందని సిపిఐ రైతు సంఘం నాయకులు రావి మాల్యాద్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ పెంచుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జలదంకి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ. (ఎం ) రైతు సంఘం నాయకులు రావి మాల్యాద్రి మాట్లాడుతూ.. ,వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంథోనీ బాబు, గడ్డం మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## పార్కు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడండి

### - డిప్యూటీ కమిషనర్ చెన్నుడు



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్):** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పబ్లిక్ పార్కులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు, సచివాలయం కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షించాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ చెన్నుడు మాట్లాడుతూ వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ ఈ. ఈ లు రహంతూ జానీ, శేషగిరి రావు, సి. పి. హిమ బిందు, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప గుడిలో మండల పూజలు



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు లోని స్థానిక వేదాయపాలెం లో వేంచేసియున్న వేద శాస్త్ర స్వామిఅయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయ కార్తీకమాస మండల పూజలు సోమవారం ఘనంగా జరిగింది. ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హెూమం, ఉష పూజ, నవకాభిషేకం, ఉచ్ఛపూజ,శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపా రాధన, భగవతి సేవా, అత్తాళ్ళ పూజ, శ్రీ వేలీ ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం, కార్యక్రమాలు కేరళ తంత్రులచే ఘనంగా జరిగాయి. మండల పూజలుకు పులి పుల్లయ్య యాదవ్ నారాయణమ్మ దంపతులు రాచర్ల రవికుమార్ బుజ్జమ్మ దంపతులు మధ్యాహ్నం అన్నదానం ఉభయకర్తలుగా కత్తుల విజయకుమార్ సుధావాణి దంపతులు హర్ష వర్ధన్ లక్ష్మీ మనోజ్ఞ దంపతులు అయ్యప్ప స్వామి భక్తులకు రాత్రి బిక్ష కార్యక్రమంకు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్ రావు, గడ్డం విజయకుమార్, పావలా ప్రసాదు పలువురు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కావలి శాసనసభ్యులు కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణ మరియు నియోజకవర్గ క్రైస్తవ సోదరి, సోదర మణులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కొని క్రీస్తుని హృదయమంతటితో ఆరాధించే వారికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన,కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రపంచ యావత్తు క్రీస్తు పుట్టుక దినమును సుమారు 200 దేశాలలో ఈ క్రిస్మస్ పండుగను ఆరాధిస్తున్నారు. క్రీస్తుమన కొరకు మరణించి తిరిగి మన కొరకు జన్మించాడని, కాబట్టి ఆ దినమున క్రిస్మస్ జరుపుకుంటున్నాము అన్నారు. ఆయన ప్రేమ కలిగిన వాడు కాబట్టి ప్రజలు ప్రతి ఒక్కరు కూడా ఆయన పుట్టిన దినమున క్రైస్తవ సోదరులు ఎంతో ఘనంగా జరుపుతారని బైబిల్ లో చెప్పబడిన ప్రకారం వారు తెలిపారు. క్రీస్తు పుట్టుక ను క్రిస్మస్ అని తెలిపారు. ఈ క్రిస్మస్ దినమున ప్రతి క్రైస్తవులు నిండు మనస్సు తో ఏసుక్రీస్తుని ఆరాధిస్తారని మనము కూడా ఆయన ప్రేమ కలిగి, ఇతరులను ప్రేమించే మనసు కలిగి ఉండేందుకు ప్రయత్నం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తుమ్మలపెంట రోడ్డులో జరుగుతున్న పనులను పరిశీలించిన శాసనసభ్యులు కావ్య



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సోమవారం కావలి శాసనస భ్యులు కావ్య కృష్ణారెడ్డి తుమ్మలపెంట రోడ్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అతి త్వరలోనే కావలి తుమ్మలపెంట ప్రారంభం కాబోతుం దని కావలి రూరల్ ప్రాంత ప్రజలకు ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగప డుతుందని, నిరంతరము రూరల్ ప్రాంత వాసులు వ్యాపారం నిమిత్తం పనులు నిమిత్తం కావలి కి వస్తుంటారని గత ప్రభుత్వంలో జరిగిన విధంగా ప్రస్తుత ప్రభుత్వంలో జరగకూడదనే ఉద్దేశంతోనే అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కావలి పట్టణము, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



## వైన్ షాప్ తొలగింపపై న్యాయస్థానంలో పోరాట చేస్తాం

నెల్లూరు, మేజర్ న్యూస్ : నెల్లూరు నగరంలోని వాకర్స్ రోడ్డు, పరమేశ్వరి నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ వైన్ షాప్ పై న్యాయస్థానంలో పోరాటం చేస్తామని వైన్ షాప్ వ్యతిరేక వేదిక నాయకులు సయ్యద్ సర్దార్ తెలిపారు. సోమవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సోమవారం ఈ ప్రాంతంలో కొన్ని అవాంఛనీయ శక్తులు వైన్ షాప్ దగ్గర రేకెత్తించిన ఉద్రిక్త పరిస్థితులను వైన్ షాప్ వ్యతిరేక వేదిక వారికి ఎలాంటి సంబంధం లేదని తెలియపరిచారు. జిల్లా కలెక్టర్, ఎక్సైంజ్ శాఖ వైన్ షాపును త్వరితగతంగా తొలగించడానికి హైకోర్టులో కూడా న్యాయపరంగా తగిన విధంగా స్పందించాలని కోరారు. పోలీస్ శాఖ ఈ బ్రాందీ షాప్ పై నిఘా ఉంచి మందుబాబుల ద్వారా అల్లర్లు జరగ కుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జన నివాసాలకు, దేవాలయాలకు, మసీదులకు, చర్చిలకు, స్కూళ్లకు, కాలేజీలకు, హాస్పిటలకు, మొదలకు ప్రాంతాల్లో సమీపంలో ఉన్న వైన్ షాపులను న్యాయ పరంగా తొలగించడానికి ఉన్న అవకాశాలను కూడా వైన్ షాప్ వ్యతిరేక వేదిక న్యాయ నిపుణులతో చర్చించాలని నిర్ణయించుకోవడం జరుగుతుందని తెలిపారు. హైకోర్టు సూచన మేరకు వైన్ షాప్ వ్యతిరేక వేదిక కూడా ఈ కేసులో పరంగా ముందుకు పోతామని తెలిపారు. ఈ సమావేశంలో సయ్యద్ నవీద్, షకీల్ అహ్మద్, సయ్యద్ సర్దార్, జుబేర్ బాయ్, అబ్దుల్ గని, సందాని, రఫీ, ఇంతియాజ్ తదిరులు పాల్గొన్నారు.

## ప్రజా విజ్ఞప్తుల దినం "స్పందన"ను సద్వినియోగం చేసుకోండి

**- మోర్ల సుప్రజ మురళి**



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా విజ్ఞప్తుల దినమైన "స్పందన' 'ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయం లోని స్పందన కార్యక్రనికి హాజరైన ఆమె ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజా వినతులను నగర పంచాయతిలోని వివిధ విభాగల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానిక సమస్యలకు స్థానికంగానే పరిష్కారం చూపాలన్న సదుద్దేశంతో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సివిల్ సప్లైస్ సమావేశంలో పాల్గొన్న వేమిరెడ్డి

నెల్లూరు, మేజర్ న్యూస్ : విజయవాడ, కానూరు రోడ్డులోని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ నందు జరిగిన బోర్డు సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలు పై చర్చించారు. త్వరలో ప్రజలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకొని ప్రకటిస్తామని చెప్పారు.

## బీద సతీమణికి పితృ వియోగం



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సతీమణి బీద జ్యోతి మరియు మాజీ కార్పొరేటర్ పొన్నె బోయిన ఓం ప్రకాష్ ల తండ్రి పోన్నెబోయిన సుందర రామయ్య గారు ఈరోజు మధ్యాహ్నం 12.50 స్వర్గస్తులైనారు. మంగళవారం, ఉదయం గం.10.30 ని.లకు మైపాడు రోడ్ లోని మారుతీ నగర్, 2 వ వీధి, ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న వారి నివాసం నుంచి అంతిమయాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సాధించాలి

**- ప్రతి ఒక్కరూ విద్యుత్ మీటర్లు బిగించుకోవాలి**
**- సూర్య ఘర్ పథకాన్ని ఎస్సీ, ఎస్టీలు వినియోగించుకోండి**



నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) : విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. శ్రీధర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి. మురళి సిబ్బందికి ఆదేశించారు. సోమవారం కోటమిట్ట లోని విద్యుత్ రెవిన్యూ కార్యాలయంలో నెల్లూరు టౌన్ డివిజన్ అధికారులతో వారు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 33 కె.వి. లైన్లు రెగ్యులర్ గా పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని దానివల్ల మనకు లోపాలు తెలుస్తాయని వెంటనే లోపాలను సవరించి వినియోగదారునికి నాణ్యమైన విద్యుత్తును అందించవచ్చని తెలిపారు. సంస్థ ఆర్థిక పురోగతి బాగుంటేనే సంస్థ మరియు ఉద్యోగులు బాగుంటరు అని, రెవెన్యూ వసూలు రాబట్టడం సంస్థ ఉద్యోగులందరికీ ప్రధమ బాధ్యతని తెలిపారు. ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయంలో కరెంట్ బిల్లులు చెల్లించడానికి వచ్చే వినియోగదారులకు డిజిటల్ పేమెంట్స్ గురించి తెలియజేయాలన్నారు. రెవిన్యూ బకాయిలు వసూలు చేయడంలో ముందంజలో ఉన్న టౌన్ హాల్ సెక్షన్ ఏఈని, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకాన్ని ఎస్సీ,ఎస్టీ వినియోగదారులు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సూర్యఘర్ పథకాన్ని క్షేత్రస్థాయిలో వినియోగదారులకు తెలియజేయాలని అధికారులను కోరారు ప్రతి ఒక్క సర్వీసు బిల్లింగ్ ఐఆర్డీఏ స్కానింగ్ ద్వారా బిల్లింగ్ జరగాలని అలా బిల్లింగ్ జరిగితే ఖచ్చితమైన రీడింగ్ తో బిల్లు ఇవ్వచ్చని తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు విద్యుత్ మీటర్ ను బయట బిగించుకోవలసినదిగా కోరారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని మీరు బాగా పనిచేస్తే వినియోగదారుని దగ్గర మంచి పేరు వస్తుంది మరియు సంస్థ కు మంచిపేరు వస్తుంది అని తెలిపారు. రెవిన్యూ కార్యాలయంలో కానీ డిజిటల్ పేమెంట్ ద్వారా కానీ చెల్లించాలని తెలిపారు. ఈ సమావేశంలో నెల్లూరు టౌన్ డిప్యూటీ ఇంజనీర్లు అశోక్,సునీల్ ,కిరణ్ మరియు అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ బొబ్బిలి సురేఖ, ఆశాలత,అసిస్టెంట్ ఇంజనీర్స్ లక్ష్మీనారాయణ, మునిశేఖర్, విజయ్, గోపాలకృష్ణ ,విజయ్ కుమార్, లక్ష్మీ ,దామోదర్, సతీష్, నస్రుల్ల, రమణ, కృష్ణవేణి, ఆచారి, సూర్యగాంధీ, సురేష్ పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదులో ముందంజలో ఏఎస్ పేట



**అనుముసముద్రంపేట మేజర్ న్యూస్ :** టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్ పేట మండలం అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసి ముందస్తులో నిలిచింది రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్పేట మండలంలో టిడిపి సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు గిరి నాయుడు కాటంరెడ్డి రవీంద్రారెడ్డిల పర్యవేక్షణలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు చొరవతో సభ్యత్వాలను అధిక సంఖ్యలో నమోదు చేశారు ఇప్పటివరకు సుమారు 17వేల సభ్యత్వాలను నమోదు చేశారు మరో రెండు మూడు రోజుల్లో మండలంలో 70 శాతం సభ్యత్వాల నమోదు పూర్తి చేస్తామని మండలంలోని టిడిపి నాయకులు తెలిపారు గ్రామాల్లో టిడిపి పార్టీ మీద అభిమానంతో ఉత్సాహంగా కార్యకర్తలు ముందుకు వచ్చి సభ్యత్వాలను నమోదు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మండలంలోని నాయకులు తెలిపారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా టిడిపి సభ్యత్వాల నమోదు కార్యక్రమం జరుగుతుంది ఏ ఎస్ పేట మండలం సభ్యత్వాల నమోదు లో ముందంజలో ఉండడంతో నాయకులు ఆనందంలో ఉన్నారు అలాగే మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు టిడిపి సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్కరికి మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన

నెల్లూరు, కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ ): ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీదారులకు ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వాహనాలపై ప్రయాణించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల, అతివేగంగా ప్రయాణించడం వలన కలిగే అనర్థాలను ప్రజలకు అర్థమయ్యేలా వీడియో రూపంలో ప్రదర్శించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన పలువురు అర్జీదారులు ఈ వీడియోను వీక్షించారు. నెల్లూరు నగర ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు.



## బుచ్చిలోని గ్లోబల్ స్కూల్లో ఘనంగా మాథ్స్ డే వేడుకలు...

బుచ్చిరెడ్డిపాలం మేజర్ న్యూస్ : బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని గ్లోబల్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కరెస్పాండెంట్ గౌసియా ముగ్ధం పాల్గొన్నారు అనంతరం ఆమె మొదటగా శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని మాథ్స్ ప్రత్యేకత గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన రకరకాల గణిత ఫార్ములాలను చాట్ల రూపంలో ప్రదర్శించారు అనంతరం గణితమునకు సంబంధించిన క్విజ్ పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.





## ఘనంగా ఆనం వివేకానంద రెడ్డి 75వ జయంతి

**నెల్లూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సింహపురి ముద్దుబిడ్డ, నిత్యం ప్రజల్లో వుంటూ జనం కోసం పనిచేసిన జననేత, నెల్లూరు మాజీ శాసనసభ్యులు, ఆనం వివేకానంద రెడ్డి 75వ జయంతిని నెల్లూరు నగరంలోని ఆనం నివాసంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు నెల్లూరు ప్రజానీకంతో వివేకానంద రెడ్డికి ఉన్న అనుబంధం వెలకట్టలేనిదన్నారు. ఆయన చివరి వరకు కూడా నెల్లూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు.

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం..



**పొదలకూరు మేజర్‌న్యూస్:** సర్వేపల్లి నియోజకవర్గంలో అన్నదాతలు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని పొదలకూరు తెలుగుదేశంపార్టీ యూత్ నాయకులు ప్రశ్నించారు. పట్టణంలోని ఆర్‌అండ్ బి అతిథి గృహంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి టిఎన్‌ఎస్‌ఎఫ్ తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు కలగట్ల సందీప్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ మారిందని ప్రజలు ఆ విషయం గ్రహించి కూటమి ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు.ప్రభుత్వం వచ్చి ఆరునెలలే గడుస్తున్న అభివృద్ధి ప్రధంలో దూసుకుపోతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు.అన్నదాతలు ఆనంగా ఉంటే మాజీ మంత్రి కాకాణికి ఎందుకంతా కడుపుమంటని ప్రశ్నించారు. నిద్రలేచింది మొదలు కరోనా ప్యాలెస్ లో కూర్చొని సోషల్ మీడియాలో అవాస్తవాలు పోస్టులు పెట్టి శునకానందం పొందుతున్నారని తెలిపారు. అనంతరం సర్వేపల్లి టిడిపి తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఆదాల మురళీరెడ్డి టిడిపి యూత్ నాయకుడు అట్లూరి అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆనందాన్ని మాజీ మంత్రి కాకాణి ఓర్వలేకపోతున్నారని ధ్వజమెత్తారు.రూ.6 కోట్లతో ఇరిగేషన్ కాలువల మరమ్మతులు జరిగితే రూ.20 కోట్ల అవినీతి అని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు.నిత్యం కా..కా..కా..కా అంటూ కాకిలా అరవడమే కాకాణి పనిగా పెట్టుకున్నాడని దుయ్యబట్టారు.కనుపూరు కాలువలో పడవలతో పూడికతీసి ఉమ్మడి ఏపీలోనే కొత్త చరిత్ర సృష్టించిన వ్యక్తి ఒక్క కాకాణి గోవర్ధన్ రెడ్డి మాత్రనే అని అన్నారు. .ఈ కార్యక్రమంలో జహీర్, విజయ్ రెడ్డి,రాజా,మోహన్,మధు,బాబులు,ప్రసాద్,మోహిత్,పవన్ పొదలకూరు టౌన్ యూత్ పాల్గొన్నారు.

## కళాకారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రంగస్థల,జానపద, పండిరిభజనల, తోలుబొమ్మలాటల, వీధిబాగవతంల కళాకారుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రాష్టంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వమైనా తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ప్రాంతంలోని కళాకారులసంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. గత ప్రభుత్వం వద్ద ఎంతగా మొరపెట్టుకున్నా వృద్ధకళాకారులకు పెన్షన్లు, ఆర్టీసీబస్సుల్లో రాయితీ, కళాకారులకు గుర్తింపుకార్డుల మంజూరు, దేవాలయాల్లో, ఆధ్యాత్మికకేంద్రాల్లో ప్రదర్శనలకు అవకాశం ఇవ్వకపోగా రంగస్థల వృత్తికళాకారులకు బ్రతుకుదెరువుగా ఉన్న చింతామణి నాటక ప్రదర్శనను నిషేధించారని వారు ఆవేదనతో తెలిపారు. గతంలో 15సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లాలో 560మందికి మాత్రమే వృద్ధకళాకారుల పెన్షన్ మంజూరు చేశారని, అనంతరం ఎంతగా మొరపెట్టుకున్నా 60సంవత్సరాలు దాటిన అర్హులు వందలాదిమంది ఉన్నా వారికి పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. చింతామణినాటక ప్రదర్శనపై విధించిన నిషేధం రద్దుచేయాలని అరిచిగీపెట్టినా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టిచుకొనకుండా పెడచెవినపెట్టిందన్నారు. కళాకారులకు గుర్తింపుకార్డులంటూ దరఖాస్తున్న స్వీకరించిన గత ప్రభుత్వం కార్డులివ్వనేలేదన్నారు. వయసుమీరిన అర్హులైన కళాకారులకు పెన్షన్లు మంజూరుచేయాలన్నా జిల్లాపౌరసంబంధాల శాఖకు దరఖాస్తులు చేసే అవకాశం కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని వారు ఆవేదనతో తెలిపారు. గుర్తింపు కార్డులుంటే ఏదేని ప్రదర్శనలకు వెళ్ళే సమయంలో ఎవరూ అడ్డుకొనకుండా ఉంటుందని భావించినా ఆకార్డులు ఇవ్వలేదన్నారు. ప్రదర్శనలకోసం వివిద ప్రాంతాలకు ప్రయాణాలు చేయాల్సి ఉన్నందున ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని కూడా కోరినా పట్టించుకోలేదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా కళాకారుల వృత్తి ప్రాధాన్యతగా అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, అందరు కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని, కళాప్రదర్శనలే వృత్తిగా నమ్ముకొని సరైన అవకాశాలు లేక ఇబ్బందిపడుతున్నందున కళాకారుల ప్రదర్శనలకు దేవాలయాలు, ధార్మికసంస్థల్లో అవకాశం కల్పించాలని వారు నేటి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తాము ప్రజలమేనని, ఓటర్లమేనని, తాము కూడా ప్రజాప్రతినిధులను ఎన్నుకున్నామని, అన్నివర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్న ప్రభుత్వం కళాకారులను కూడా ఆదుకోవాలని, తమ సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

## క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చిలు

**జలదంకి, మేజర్ న్యూస్ :** జలదంకి మండలంలోని చర్చిలు కిస్మస్ కు ముస్తాబయ్యాయి. గత మూడు రోజుల నుంచి చర్చిలకు రంగురంగు విద్యుత్ దీపాలతో సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు. జమ్మలపాలెం లో చర్చి విద్యుత్ దీపకాంతుల్లో శోభయామానంగా దర్శనమిస్తోంది.



## అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వంలు ఐసిడిఎస్ పరిస్థితిని గమనించి బలోపేతం చేయాలని, అంగన్‌వాడీ కార్యరక్తలు, సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా మండల నాయకులు జి.శివప్రసాద్, ఏ.నాగయ్య, సిపిఎం పట్టణ ప్రధానకార్యదర్శి కె.డేవిడ్‌రాజు, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్ హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ తదితరులు డిమాండ్ చేశారు. వారు విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన గ్రాట్యుటిఅమలు తీర్పును ప్రక్కనపెట్టారన్నారు. దేశవ్యాపితంగా అంగన్‌వాడీలకు మొబైల్‌ఫోన్లు ఇవ్వకుండా పోషణ్‌ట్రాక్ యాప్‌ను తెచ్చి ఆధార్‌ను లింక్‌చేసి లబ్దిదారుల లిస్టును తగ్గించిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయనందునే 42రోజులు నిరవధికసమ్మె చేయాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలు చేయాలని, ఐఎల్‌సి శిపార్సుల ప్రకారం కనీసవేతనాలు 26వేల రూపాయలు, పెన్షన్, పి.ఎఫ్, ఇఎస్‌ఐలను అమలుచేయాలని, మినీవర్కర్లను మెయిన్‌వర్కర్లుగా గుర్తించాలని, ఆ సెంటర్లకు హెల్పర్లను నియమించాలని, 42రోజుల సమ్మె కాలంలో ప్రభుత్వం మినిట్స్‌కాపీలో అంగీకరించిన అంశాలను జివోలుగా ఇవ్వాలని, అంగన్‌వాడీప్రీస్కూల్స్‌ను బలోపేతం చేయాలని, 5సంవత్సరాలలోపు పిల్లలు ప్రవేటు కాన్వెంట్లకు వెళ్ళకుండా జివో ఇవ్వాలని, 4లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలని, ఐసిడిఎస్ ప్రవేటీకరణ, ప్రభుత్వసంస్థల ప్రవేటీకరణ ఆపాలని, ఎన్నికలనంతరం కొన్ని ప్రాంతాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలను బలవంతంగా రాజీనామాలు చేయించడం, సెంటర్లకు తాళాలు వేయడం, రాజకీయవేధింపులకు పాల్పడడం ఆపాలని వారు డిమాండ్ చేశారు.

## 68వ రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీల్లో మూడవ స్థానం సాధించిన సౌత్ మోపూర్ విద్యార్థి

**నెల్లూరు రూరల్ మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామపంచాయతీలో వాణిశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈనెల 22,23వ తేదీల్లో 68వ రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీల్లో ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో సౌత్ మోపూర్ వాణిశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 9 తరగతి చదువుతున్న విద్యార్థి షైక్. గఫ్రీనా ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడో స్థానం సాధించడం జరిగింది వాణిశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అన్వర్ హుస్సేన్ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ డైరెక్టర్ పి.నాగేంద్ర రావు కి అభినందనలు తెలియజేశారు.



## బలిజల ఆత్మగౌరవసభను జయప్రదం చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కాపునాడు పూర్వ చైర్మెన్ దివంగత మిరియాల వెంకట్రావు 85వజయంతి, విజయవాడ పూర్వ శాసనసభ్యులు దివంగత వంగవీటి మోహన్‌రంగారావు 36వ వర్ధంతి కార్యక్రమాలను పురస్కరించుకొని ఈనెల29వతేదీ నెల్లూరులో జరుగనున్న బలిజల ఆత్మగౌరవసభకు జిల్లావ్యాప్తంగా అధికంగా తరివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయలసీమబలిజ మహాసభ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వెలిశెట్టి శ్రీహరిరాయల్ కోరారు. 29వతేదీ ఉదయం 10 గంటలకు నెల్లూరులోని ఇరుకళలపరమేశ్వరి దేవస్థానం సమీపంలోని కాపు(బలిజ)భవన్‌లో ఈకార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రత్యేక అతిధులుగా రాష్ట్ర పురసాలకశాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ- రమాదేవి దంపతులు, తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు(జనసేన), శాసనసభ్యులు, టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, శాసనమండలి సభ్యులు సి.రామచంద్రయ్య, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మెన్ కొత్తపల్లి సుబ్బరాయుడు, విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాబాబు, గౌరవ అతిధులుగా చిత్తూరు మాజీ శాసనసభ్యులు ఏ.ఎస్.మనోహర్, చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్, బిజెపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మెన్ కోలా ఆనంద్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, విక్రమసింహాపురి యూనివర్శిటి ఇన్‌చార్జ్ వైస్‌ఛాన్సిలర్ ప్రొఫెసర్ ఎస్.విజయభాస్కర్, ఏపియుఎఫ్‌ఐడిసి డైరెక్టర్ ఊకా విజయకుమార్, ఆరుజిల్లాల కాపుసంఘ నాయకులు హాజరవుతారని శ్రీహరిరాయల్ పేర్కొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలలో దగ్ధమైన లారీ

**దగదర్తి మేజర్ న్యూస్ :** మండలంలోని జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కారణంగా లారీ దగ్ధం అయింది. హర్యానా నుండి పాండిచ్చేరి మెకానికల్ పరికరాల లోడుతో వెళుతున్న లారీ ఇంజన్ నుండి అకస్మాత్తుగా మంటలు చెలరేడగంతో అప్రముఖమైన లారీ డ్రైవర్ లారీను రోడ్డు పక్కకు నిలిపి వేశాడు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో క్యాబిన్ పూర్తిగా దగ్నమైంది. ప్రాణాలతో బయటపడ్డ లారీ డ్రైవర్ క్లీనర్,సమాచారం అందుకున్న దగదర్తి ఎస్సై జంపానీ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

